# బాధిత కుటుంబాలకు అండగా కొత్తూరు కాంగ్రెస్ పార్టీ నాయకులు



రాయపర్తి జూన్ 26 (వుదయం ప్రతినిధి)బీమండలం,కొత్తూరు గ్రామంలో నిరుపేద కుటుంబనికి చెందిన కాందికట్ల కొమురమ్మ కొద్దీ రోజుల క్రితం అనారోగ్యం తో మరణించగా,ఈరోజు వారి కుటుంబ సభ్యులను పాలకుర్తి శాసన సభ్యురాలు మామిడాల యశస్విని ఝాన్సీ రెడ్డి , టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు అనుమండ్ల ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో 50 కేజీ ల బియ్యం కాంగ్రెస్ పార్టీ నాయకులు అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీగ్రామశాఖఅధ్యక్షులుకందికట్లయాకయ్య, నాయకులుకందికట్ల సంతోష్ (ఆరోగ్యశ్రీ)కందికట్ల కొమురయ్యచిర్ర బాబుదొమ్మటి కుమారస్వామిఅంబటి కుమారస్వామినాలం రవి (%వఇ ఎజ్ష%)బోనగిరి సంపత్ ,తాణికొండ రంగారావుతదితరులు పాల్గొన్నారు.

# పరకాల మున్సిపల్ కమిషనర్ పై మాజీ కౌన్సిలర్ దౌర్జన్యం.

**-పోలీసులకు ఫిర్యాదు చేసిన కమీషనర్ సుష్మ.**
**-మాజీ కౌన్సిలర్ పై కేసు నమోదు.**



పరకాల 26 (వుదయం ప్రతినిధి): పరకాల మున్సిపల్ కమిషనర్ సుష్మపై పట్టణానికి చెందిన బిజెపి నాయకులు, మాజీ కౌన్సిలర్ ఆర్.పి జయంత్ లాల్ దౌర్జన్యానికి పాల్పడ్డగా కమిషనర్ సుష్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సిఐ క్రాంతి కుమార్ తెలిపారు. ఇందుకు సంబంధించి పూర్తి వివరాలు సిఐ కథనం మేరకు బుధవారం ప్రైవేటు వ్యక్తుల ప్రహరీ గోడకు సంబంధించిన వివాదంలో జయంతిలాల్ మున్సిపల్ కార్యాలయానికి వెళ్లి అక్కడ విధులు నిర్వహిస్తున్న బిల్డింగ్ ఇన్స్పెక్టర్ సందీప్ రెడ్డిపై దురుసుగా ప్రవర్తించడం జరిగిందన్నారు. అనంతరం మీతో పనిలేదంటూ పరకాల పట్టణ మున్సిపల్ కమిషనర్ కడారి సుష్మ చాంబర్ కు అనుమతి లేకుండా తలుపులను తోసుకుంటూ చొచ్చుకు వెళ్లి అక్కడ విధుల్లో ఉన్న కమిషనర్ సుష్మను అనుచితమైన మాటలతో దూషించి, నువ్వు ఎట్లా జాబ్ చేస్తావో నీ అంతు చూస్తా అంటూ బెదిరింపులకు పాల్పడంతో పాటు అతనికి సంబంధం లేని విషయంలో గొడవకు పాల్పడ్డట్లు తెలిపారు. అంతేకాకుండా సూర రాజయ్య అనే వ్యక్తిని పురుగుల మందు డబ్బా ఇచ్చి తీసుకువచ్చి కార్యాలయం ముందు ఆత్మహత్యకు పాల్పడాల్సిందిగా ప్రోత్సహించినట్లు వెల్లడించారు. కమిషనర్ ఫిర్యాదు మేరకు ఆర్పీ జయంత్ లాల్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ వెల్లడించారు.

# మాదక ద్రవ్యాల పై ప్లకార్డులతో

**-అవగాహన ర్యాలీ**
**-ఎస్సై ఉదయ్ కుమార్**



ధర్మపురి జూన్ 26(వుదయం విలేకరి):మాదక ద్రవ్యాల పై విద్యార్థులతో కలిసి ప్లకార్డులతో ఎస్సై ఉదయ్ కుమార్ అవగాహన ర్యాలీ నిర్వహించారు.గురువారం జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు అంతర్జాతీయ మాదకద్రవ్య దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం పురస్కరించుకొని ధర్మపురి పోలీస్ వారి ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ బాలికల పాఠశాల, ఆంగ్లో వేదిక్ పాఠశాల విద్యార్థులతో కలసి స్థానిక పోలీస్ స్టేషన్ నుండి పట్టణం లోని వీధుల గుండా పటేల్ చౌరస్తా,గాంధీ చౌరస్తాల నుంచి నంది చౌరస్తా వరకు విద్యార్థులతో కలసి ప్లకార్డ్స్ ప్రదర్శిస్తూ అవగాహన ర్యాలీ నిర్వహించడం జరిగినది. ర్యాలీ అనంతరం నంది చౌరస్తా వద్ద విద్యార్థులు మానవహారంగా ఏర్పడి పోలీస్ వారు మాదక ద్రవ్యాల నిరోధానికై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమం లో ధర్మపురి పోలీస్ సిబ్బంది, ప్రభుత్వ బాలికల,ఆంగ్లో వేదిక్ పాఠశాలల ప్రధాన ఉపాధ్యా యులు,విద్యార్థిని ,విద్యార్థులు పాల్గొన్నారు.

# వీడిన సర్వేయర్ తేజేశ్వర్ హత్య కేసు

**-8 మంది నిందితులు అరెస్టు**
**-జిల్లా ఎస్పీ టి శ్రీనివాసరావు**



గద్వాల జూన్ 26 (వుదయం ప్రతినిధి): జోగులాంబ గద్వాల జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ టి శ్రీనివాసరావు మీడియా సమావేశంలో మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాలలో సంచలనం సృష్టించిన నవ వరుడు తేజేశ్వర్ హత్య కేసు ను జోగులాంబ గద్వాల జిల్లా పోలీసులు చేధించారు. తన అక్రమ సంబంధానికి అడ్డువస్తున్నాడని కట్టుకున్న భార్య ఐశ్వర్య, ప్రియుడు తిరుమల్ రావు కలిసి తేజేశ్వర్ ను సుఫారీ గ్యాంగ్ తో మర్డర్ చేయించినట్లు పోలీసులు దర్యాప్తులో తేలింది. దీంతో 8 మంది నిందితులను పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు జిల్లా ఎస్పీ టి.శ్రీనివాస్ రావు గురువారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో వెల్లడించారు. వారి నుండి కారు, 2-ఎరుకలి కొడవల్లు,1 కత్తి, 1,20,000 రూపాయల నగదు,10 మొబైల్ పోన్ లు, జీపీఎస్ ట్రాకర్ స్వాధీనం చేసుకున్నామని తెలిపారు.

# జిల్లా వైద్యాధికారిని కలిసిన.

**-108ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ జనార్ధన్**



జగిత్యాల జూన్ 26 (వుదయం విలేఖరి ): జగిత్యాల జిల్లా వైద్యాధికారి డా. ప్రమోద్ కుమార్ ను బదిలీ పై వచ్చిన నూతన 108 ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రోగ్రావ్ మేనేజర్ జనార్ధన్,జగిత్యాల జిల్లా కోఆర్డినేటర్ కుమారస్వామిలు గురువారం డిఎం అండ్ హెచ్ ఓ కార్యాలయంలో మర్యాదపూ ర్వకంగా కలిసి బొకే అందజేశారు. ఈ సందర్భంగా జిల్లాలో 108,102 అంబులెన్స్ లు అందిస్తున్న సేవలను జిల్లా వైద్యాధికారి కి వివరించగా సేవల పై సంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలిపారు.

# విద్యాలయాల్లో మద్యం సేవిస్తున్నారని గ్రామ ప్రజల ఆవేదన



పరకాలజూన్ 26 (వుదయం ప్రతినిధి): విద్యాలయాలు దేవాలయంతో సమానం అలాంటి చిన్న పిల్లల కోవెలగా భావించే అంగన్వాడీ కేంద్రంలో బుధవారం అర్ధ రాత్రి మద్యం సేవిస్తున్న పరకాల మండలం నాగారం గ్రామ యువకులు గొట్టె అనిల్, కార్తీక్, సాయి కిరణ్, ముగ్గురు యువకులు చదువు నేర్చుకునే చోట తాగుడు ఎంత వరకు సమంజసం యువత పెడదారిన పడకుండా చూడాలని ఇలా మాదకద్రవ్యాలకు బానిసలైన యువతను అవగాహన కల్పిస్తూ భవిష్యత్తులో మళ్లీ ఇలాంటి తప్పులు జరగకుండా చూడాలని గ్రామ ప్రజలు కోరారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంతోనే పేదలకు న్యాయం

**-ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ**
**-కాంగ్రెస్ నాయకులు కడారి శ్రీనివాస్ యాదవ్**



వెల్దండ జూన్ 26 (వు దయం ప్రతినిధి) కాంగ్రెస్ ప్రభుత్వం తోనే పేదలకు న్యాయం జరుగుతుందని సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి సహకారంతో లేని ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యాయని కాంగ్రెస్ నాయకులు కడారి శ్రీనివాస్ యాదవ్ , పొనుగోటి రవీందర్ రావు లు అన్నారు మండల పరిధిలోని కో ట) గ్రామంలో మంజూరు అయిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేశారు కార్యక్రమంలో శివమ్మ పంచాయతీ కార్యదర్శి భాస్కర్ ,రవిశేఖర్, వెంకటయ్య, కృష్ణయ్య ,రవికుమార్ రవీందర్ తో పాటు పలువురు పాల్గొన్నారు

# శ్రీలక్ష్మీ నృసింహుని హుండీ ఆదాయం లెక్కింపు

**-మొత్తం ఆదాయం 71లక్షల53వేల 190 రూపాయలు**



ధర్మపురి జూన్ 26(వుదయం విలేకరి):ధర్మపురి శ్రీలక్ష్మీ నరసింహా స్వామి దేవస్థానం ఆవరణలో గురువారం 98 రోజులకు సంబంధించిన హుండీలను లెక్కించారు. మొత్తం లెక్కించగా 71 లక్షల 53 వేల 190 రూ ఆదాయం వచ్చిందని, మిశ్రమ బంగారం 68 గ్రా,మిశ్రమ వెండి 7 కిలోల 400 గ్రా,విదేశీ నోట్లు 32 వచ్చాయని ఈఓ సంకటాల శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్ర మంలో దేవాదాయశాఖ కరీంనగర్ సహాయ కమిషనర్ ఎన్.సుప్రియ, సీనియర్ అసిస్టెంట్ అల్వాల్. శ్రీనివాస్,ఆర్య వైశ్య సంఘం కోశాధికారి జక్కు. దేవేందర్, తిరుమల సేవా గ్రూప్ ఇంచార్జి రవీందర్, సభ్యులు, కరీంనగర్, ధర్మపురి,లక్షెట్టిపేట్ సేవకులు, ఇతరులు,యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా మేనేజర్, సిబ్బంది,పోలీస్ సిబ్బంది, ధర్మకర్తల మండలి సభ్యులు దేవస్థానం అర్చకులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

# జిల్లా వైద్యాధికారిని కలిసిన.

**-108ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ జనార్ధన్**



జగిత్యాల జూన్ 26 (వుదయం విలేఖరి ): జగిత్యాల జిల్లా వైద్యాధికారి డా. ప్రమోద్ కుమార్ ను బదిలీ పై వచ్చిన నూతన 108 ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ జనార్ధన్,జగిత్యాల జిల్లా కోఆర్డినేటర్ కుమారస్వామిలు గురువారం డిఎం అండ్ హెచ్ ఓ కార్యాలయంలో మర్యాదపూ ర్వకంగా కలిసి బొకే అందజేశారు. ఈ సందర్భంగా జిల్లాలో 108,102 అంబులెన్స్ లు అందిస్తున్న సేవలను జిల్లా వైద్యాధికారి కి వివరించగా సేవల పై సంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలిపారు.

# పాఠశాల విద్యార్థిని పై అత్యాచారం ఉపాధ్యాయుడికి 17 ఏళ్ల కఠిన శిక్ష, రూ.1.5 లక్షల జరిమానా



పెద్దపల్లి జిల్లా జూన్ 26 (వుదయం) ప్రతినిధి:2013లో కాల్వ శ్రీరాంపూర్ (జెడ్ పి హెచ్ఎస్) పాఠశాలలో చదువుతున్న పదోతరగతి విద్యార్థిని పై అత్యాచారం కేసులో నిందితుడిగా ఉన్న హన్మకొండకు చెందిన సాతూరి మధుకర్ కు పెద్దపల్లి ఫాస్ట్‌ట్రాక్ ప్రత్యేక కోర్టు 17 ఏళ్ల కఠినమైన కారాగార శిక్షతో పాటు రూ. 1,50,000 జరిమానా విధించింది. 52 ఏళ్ల మధుకర్ అదే స్కూల్లో ఇంగ్లీష్ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న సమయంలో విద్యార్థినిపై పలు మార్లు లైంగిక దాడులకు పాల్పడ్డాడు. మొదట పాఠశాలలో సాయంత్రపు తరగతుల పేరుతో స్టాఫ్‌రూమ్‌లో ఆమెపై అత్యాచారం చేసి, ఆమెను మౌనంగా ఉండమని బెదిరించాడు. డిగ్రీకి హనుమకొండ వెళ్లిన తర్వాత కూడా ఆమెను అనుసరించి లైంగిక వేధింపులు కొనసాగించాడు. తన స్నేహితుడి గదిలోనూ, గుప్తంగా తీసిన ఫోటోలు, వీడియోల ఆధారంగా బెదిరించి అత్యాచారానికి పాల్పడ్డాడు. 2017లో ఆమెకు పెళ్లైనప్పటికీ, వీడియోలు భర్తకు పంపించి ఆమె వివాహ జీవితాన్ని నాశనం చేశాడు. దాంతో ఆమె భర్త విడాకులు ఇచ్చాడు. అనంతరం బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు అయింది. అప్పటి కాల్వ శ్రీరాంపూర్ ఎస్సై జనీ పాషా, తదుపరి ఏసీపీ హబీబ్ ఖాన్ ఆధ్వర్యంలో దర్యాప్తు పూర్తి చేసి చార్జిషీట్ దాఖలు చేశారు. పెద్దపల్లి ప్రత్యేక కోర్టులో జరిగిన విచారణలో న్యాయమూర్తి సునీత వాదనలు విని మధుకర్ నేరం చేసినట్లు నిర్ధారించడంతో శిక్ష ఖరారు చేశారు. ఈ కేసులో ప్రజా అభియోజకుడిగా బాదం రమేష్ వాదనలు వినిపించి నిందితుడిని శిక్షించేందుకు కృషి చేశారు. సాక్ష్యాల సమర్పణలో సీఐ సుబ్బారెడ్డి (సుల్తానాబాద్), ఎస్సై వెంకటేష్ (కాల్వ శ్రీరాంపూర్), కోర్టు కానిస్టేబుల్ శ్రీనివాస్, హెడ్ కానిస్టేబుల్ రవి, పోలీసు కానిస్టేబుల్ కోటేశ్వరరావు తదితరులు కృషి చేశారు. ఈ సందర్భంగా రామగుండం డీఐజీ అంబర్ కిషోర్ జా ప్రాసిక్యూషన్ బృందాన్ని అభినందించారు.

# జాతీయ కబడ్డీ జట్టు స్థానం సంపాదించిన మేడికొండ బాలిక



అలంపూర్ జూన్ 26 (వుదయం ప్రతినిధి) జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండలం మేడికొండ గ్రామానికి చెందిన ఈ శిరీష,తండ్రి జలపతి వెంకటేష్ గౌడ్, శోభన్ అండర్ 18 ఇయర్స్, ఒకటవ, బాల బాలికల, జాతీయ కబడ్డీ ఛాంపియన్ షిప్, ఉత్తరకాండ, రాష్ట్రం, హరిద్వారాలో, ఈ నెల,28-జూలై 1, న జరిగే టోర్నమెంట్ కు, బాలికల విభాగంలో, ఈ శిరీష గౌడ్ స్థానం సంపాదించింది. ఈనెల హైదరాబాదు లో జరిగిన, జూన్,11 నుండి 24 వరకు నిర్వహించినా కబడ్డీ అకాడమీలో, చక్కని ప్రతిభ కనబరిచి, జాతీయ కబడ్డీ స్థానంలో సంపాదించింది. శిరీషను, ప్రోత్సహించిన, తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్, అధ్యక్ష కార్యదర్శులు, తల్లిదండ్రుల ప్రోత్సాహం వలన ఈ స్థానం సంపాదించానని శిరీష తెలిపింది. శిరీష ను, బంధువులు, గ్రామస్తులు, ఫోన్లో అభినందించారు.

# ఐజ మండల శ్రీ కృష్ణవేణి హై స్కూల్స్ అనుమతిని రద్దు చేయాలి

**-ఐజ మండల ఎమ్ఈఓ ని విధుల నుండి తొలగించాలి**
**-జిల్లా జిల్లా కలెక్టర్ కి వినతిపత్రంను అందించిన విద్యార్థి సంఘాలు**
**-టి ఆర్ ఎస్ వి జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య**



గద్వాల జూన్ 26 (వుదయం ప్రతినిధి) అయిజ మండల కేంద్రంలో పట్టపగలే నడిరోడ్డు మీద శ్రీ కృష్ణవేణి హై స్కూల్ యజమాని పాఠ్యపుస్తకాలు, నోటుబుక్కులు అమ్ముతా ఉంటే ఎంఈఓ చర్యలు తీసుకోకపోవడం పైన జిల్లా కలెక్టర్ కి బుధవారం ఫిర్యాదు చేశారు. నిన్న అలంపూర్ నియోజకవర్గం ఐజ మండల కేంద్రంలోని శ్రీ కృష్ణవేణి హైస్కూల్ కు సంబంధించిన యజమాని స్కూలుకు పక్కనే ఫేక్ సర్టిఫికెట్ పేరు మీద బుక్ సెంటర్ ను ఓపెన్ చేసుకొని పట్టపగలే నడిరోడ్డు మీద బుక్కులు అమ్ముతా ఉంటే మేము వెళ్లి పట్టించి డీఈఓ కి ఫోన్ చేయడం జరిగింది. వెంటనే డిఈఓ ఎంఈఓకి ఫోన్ చేసి స్కూలు బుక్స్ ను సీజ్ చేయమని చెప్పగా, ఎంఈఓ డీఈవో ఆదేశాలు కూడా లెక్క చేయకపోవడం అంటే దేనికి సంకేతం? ఎంఈఓ మాట్లాడుతూ నాకు ప్రొటెక్షన్ ఇస్తే వస్తాను అనడం విడ్డురంగా ఉంది. అడ్డంగా దొరికిన కూడా అధికారులు చర్యలు తీసుకోకపోవడం ఇది విద్యా వ్యవస్థకు సిగ్గుచేటు. అధికారులే ప్రైవేట్ సంస్థలను ప్రోత్సహిస్తే, ప్రభుత్వ బడులు ఏం కావాలి అని అన్నారు. అలాగే 10వ తరగతి విద్యార్థులకు బోనఫైడ్, టీసి లకు 2000/-వరకు వసూలు చేస్తున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపించారు. ఫీజులు ఇష్టారీతిన పెంచుతూ 10 వ తరగతి 2024-25 లో 28000/- ఫీజు ఉంటే 2025-26 విద్యా సంవత్సరం లో 34000/- వరకు పెంపు చేశారని ఆరోపించారు. అదే విధంగా గురువారం ఆ స్కూల్లో పనిచేస్తున్న వర్కర్స్ ను, టీచర్స్, డ్రైవర్స్ ను ఎంఈఓ ఆఫీస్ వద్దకు తీసుకెళ్లి ధర్నా చేయించడం మరి విడ్డురం. దానికి మండల విద్యాధికారి సపోర్ట్ చేయడం అనేది ఇది ఎంతవరకు సమంజసం అని డిమాండ్ చేశారు. ఒక మండల విద్యాధికారి కింద కూర్చొని ఆ స్కూల్ యజమానానికి సపోర్ట్ చేయడం అంటే దీన్ని ఎట్లా అర్థం చేసుకోవాలని అన్నారు. కావున తక్షణమే ప్రవేటు స్కూల్ పైన కఠినమైన చర్యలు తీసుకొని స్కూల్ ల యొక్క అనుమతులు రద్దు చేసి, ఎమ్ ఈ ఓ ను విధుల నుంచి తొలగించలని డిమాండ్ చేశారు. వినతిపత్రం అందజేసిన విద్యార్థి సంఘాల నాయకులు బి ఆర్ ఎస్ వి జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య, పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షులు హాలీమ్ పాషా, వామనపల్లి రంగస్వామి, హరీష్, కొమ్ము రంగస్వామి పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు పరిశీలన



వుదయం/ వలిగొండ: మండలంలోని నాతాళ్లగూడెం గ్రామంలో స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో పైలెట్ ప్రాజెక్టు కింద మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను గురువారం స్థానిక కాంగ్రెస్ నాయకులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ తో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఉలిపె మల్లేశం, గ్రామ శాఖ అధ్యక్షులు పలుసం బాలరాజు, మాజీ ఎంపీటీసీ ఉద్దగిరి భాస్కర్, మోటే పరంధాములు, ఉద్దగిరి బాలమణి, కొడే పార్వతమ్మ, మస్కు నరసింహ, పలుసం వెంకటేష్, నారి మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# చినుకు పడితే 29 వ వార్డ్ చిత్తడే.

-నేలను తాకుతున్న విద్యుత్ తీగలు.
-ఒక వైపు మురుగు నీరు.
-మరో వైపు నేలను తాకుతున్న విద్యుత్ తీగలు.
-ప్రమాదపు అంచున 29 వార్డు ప్రజల దుస్థితి.







కోరుట్ల జూన్ 26 (వుదయం ప్రతినిధి) పట్టణ శివారు ప్రాంతాల్లో కొత్తగా అభివృద్ధి పనులు చేపడతారు అక్కడ వసతులు సరిగా లేక రవాణా వ్యవస్థ మురికి కాలువలు నిర్మణాల దశలో ఉంటాయి కాబట్టి వర్షాకాలం చినుకు పడితే చిత్తడిగా మారిపోతుంది అది సహజమే కానీ పట్టణంలో ప్రతి వార్డు సమస్యల నిలయాలు స్వచ్ఛ కోరుట్ల పేరిట ఎన్నో అవార్డులు అందుకొని కోట్ల నిధులు వచ్చిన అభివృద్ధి మాత్రం శూన్యంగానే కనిపిస్తుంది మచ్చుకు గురువారం పట్టణంలో అత్యాధునిక నిర్మాణాలు ప్రముఖులు నివసించే ప్రాంతం పాఠశాలలు హాస్పిటల్ లు ఇతర వార్డులకు వెళ్లే ప్రధాన దారులు గల చిన్న వర్షం పడితే 29 వ వార్డ్ ఎలా ఉంటుందో తెలుసుకుందాం. ప్రమాదకరంగా విద్యుత్ తీగలు పట్టణంలో కొత్త బస్టాండ్ సమీపంలో రథాలపంపు ఏరియా 29 వ వార్డులో విద్యుత్ స్తంభాలకు కేబుల్ ఇంటర్నెట్ తీగలు కిందకు వ్రేలాడుతూ పాదచారులకు వాహన దారులకు ఇబ్బందిగా మారాయి ఇంట్లో నుండి బయటకు రాకుండా అడ్డుగా ఈ తీగలు ఉండటం గమనార్హం కొన్ని రోజులుగా ఈ విదంగా ప్రజలకు అసౌకర్యంగా ఉన్న వీటిని తొలగించడంలో జాప్యం ఎందుకు జరుగుతుందో విద్యుత్ అధికారులకు తెలియాలి పోల్ చార్జీలు ఇచ్చి పుచ్చుకోవడంలో ఏమైనా అంతరాయం కలిగిందో మాకెందుకులే అనే నిర్లక్షమో తెలియదుకాని వార్డు ప్రజలకు రాకపోకలు జరిపే వారికి ఇంటికి అడ్డగా ఉన్న ఈ తీగలు తొలగించకపోవడం ఈ సమస్య గురించి ఎవరికి చెప్పాలో తెలియక సతమతమౌవుతున్నారు కేబుల్ ఆపరేటర్ల పైన మక్కువనా ఇంటర్ నెట్ వారిపైన మక్కువనా లేక వీరివురు ఇచ్చే మామూళ్ల పైన మక్కువనా అని విద్యుత్ అధికారుల తీరుపైన వార్డు ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు ఇదిలా ఉండగా పట్టణంలో ప్రతి ఏరియాలో ఇలాంటి పరిస్థితులే కనిపిస్తాయి ఇప్పటికైనా కరంటోళ్లు గజిబిజిగా విద్యుత్ స్తంభాలకు వేలాడదీసిన తీగలు సరిచేస్తారో లేదో వేచి చూద్దాం. చినుకు పడితే చాలు చిత్తడి చిత్తడే వివరాల్లోకి వెళితే కోరుట్ల పట్టణంలో బస్టాండ్ జాతీయ రహదారిని ఆనుకొని ఉన్న 29వ వార్డ్ లో చిన్న వర్షానికే ప్రతి గల్లీ బురద మయం అవుతుంది ఈ వార్డులో వర్షపు నీరు మురికి నీరు నిలిచి దోమల బెడద అధికం అయింది అడుగు తీసి అడుగు వేయలేని పరిస్థితి డ్రైనేజీలు సరిగా లేక వర్షాలు కురిస్తే ఈ రోడ్లన్నీ వాగులను తలపిస్తాయి వర్షాలు వెలిశాఖ ఆ నీరు బురద వారం రోజులైనా నిల్వవుంటుంది ఇలా నిల్వ ఉన్న నీటిలో మురిగు కాలువల నీరు కలసి ప్రజలు అనారోగ్యాలకు గురవుతున్నారు వీటి నుండి వచ్చే దుర్వాసన ఇళ్ల ముందు నిలిచిన వర్షపు మురుగు నీరు నిల్వ ఉండటంలో దోమల బెడద ఈగల బెడద అధికంగా ఏర్పడి విష జ్వరాలు సీజనల్ వ్యాధుల బారిన పడుతున్నారు ఈ వార్డులో టీచర్స్ క్లబ్ రోడ్ జెమిని కాంప్లెక్స్ రోడ్ లో ఒక నీటి కుంటను తలపించే మురుగు నీటి నిల్వాలు మనకు కనిపిస్తుంటాయి నిత్యం రద్దీగా ఉండే అధికారుల ప్రజా ప్రతినిధుల తిరిగే 29 వ వార్డులో ఇలాంటి పరిస్థితి ఉంటే పట్టన శివారు ప్రాంతాల్లో ఉండే కాలనీల పరిస్థితి చెప్పనవసరం లేదు ప్రజలు హాస్పిటల్ లకు స్కూల్ లకు పట్టణంలోని కూరగాయల మార్కెట్ కు ఈ వార్డు తర్వాత ఉన్న ఇతర వార్డులకు వెళ్లే ప్రధాన దారుల్లో కంపు కొట్టే వాతావరణం ఏర్పడితే స్వచ్ఛ కోరుట్ల పట్టణ ప్రణాళికల పేరుతో వస్తున్న నిధుల ఏమైనట్లో ఆలోచించాల్సిన విషయం ఇది మున్సిపాలిటీయా మురికి పాలిటియా అని వార్డు ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు 29 వార్డు సమస్య లపై పాలకులు దృష్టి పెట్టాలి తోట రాజేష్ పట్టణ బిజెపి ఉపాధ్యక్షులు డ్రైనేజి నిర్మణాలలో నాణ్యత లోపం ఇష్టారీతిన నిర్మించడంతో మురికిక్కాలువల నీరు ఇళ్ల ముందు రోగాలకు కారణం ఆతున్నాయి దోమల బెడద దుర్వాసనలతో సీజనల్ వ్యాధుల బారిన పడుతున్నారు డ్రైనేజి లపై కట్టే చిన్న కల్వర్టు రోడ్డు కంటే ఎత్తులో ఉండి మురికి వర్షపు నీరు నిల్వవుంటుంది ఈ నిర్మాణాలు కాసుల కోసం కాకుండా ప్రజారోగ్యం పై ప్రభావం పడకుండా ఉండేలా ఉండాలి గత మున్సిపల్ పాలకవర్గ సభ్యులు ఏళ్లుగా వార్డ్ సభ్యులుగా ఉన్న వార్డు అభివృద్ధికి చేసిందేమి లేదు వార్డ్ ప్రజల బాగోగులు పక్కకు వది లేసి కమీషన్ల కోసం పని చేశారు వార్డు మురికి కూపాలుగా మారిన పట్టించుకోలేదు అధికారాన్ని వ్యాపారంగా చూశారు తప్ప ప్రజావాసరాలను పట్టించుకోలేదు సీసీ రోడ్ల డ్రైనేజిలు నిర్మించిన కొంత కాలనికే పెచ్చులుడిపోయాయి విద్యుత్ స్తంభాల తీగలు పాదచారులకు తగిలి ప్రమాదాల సంకేతాలుగా దర్శనమిస్తున్నాయి అధికారులు ఇప్పుడైనా కళ్ళు తెరిచి తీగలు సరి చేసి మురికి నీరు నిల్వవుండకుండా ప్రత్యేమ్నాయం చూడాలి

# 29 న జరిగే ఉచిత మెగా వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోగలరు



రామకృష్ణాపూర్, జూలై 26 ((వుదయం ప్రతినిధి): ఈనెల 29 ఆదివారం రోజున రామకృష్ణాపూర్ పట్టణంలోని సింగరేణి సిఈఆర్ క్లబ్ లో సీనియర్ జర్నలిస్ట్ స్వర్గీయ మునీర్ జ్ఞాపకార్థం మునీర్ మెమోరియల్ ఆధ్వర్యంలో కరీంనగర్ రెనే హాస్పిటల్, మంచిర్యాల మెడి లైఫ్ హాస్పిటల్ వారు నిర్వహించే ఉచిత మెగా వైద్య శిబిరాన్ని పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మెడికల్ క్యాంపును విజయవంతం చేయాలని రెండో వార్డ్ మాజీ కౌన్సిలర్ పుల్లూరి సుధాకర్, రెనే హాస్పిటల్ జనరల్ మేనేజర్ పవన్ ప్రసాద్ లు తెలిపారు. అనంతరం మెడికల్ క్యాంపు వాల్ పోస్టర్ ను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. సీనియర్ జర్నలిస్టు మునీర్ జ్ఞాపకార్థం సింగరేణి క్లబ్ లో మెడికల్ క్యాంపు నిర్వహిస్తున్నామని, ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని సూపర్ స్పెషాలిటీ డాక్టర్లు అందుబాటులో ఉంటారని తెలిపారు. పేదవారికి కార్పొరేట్ వైద్యం అందించేందుకు కృషి చేస్తున్నామని, గత మూడు సంవత్సరాలుగా మెడికల్ క్యాంపు నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ మేనేజర్ అభిలాష్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు పలిగిరి కనకరాజు, వసీముద్దీన్, శంకర్, పాషా, సారయ్య, రాజేందర్, సాయికువూర్ తదితరులు పాల్గొన్నారు.

# పరకాల పట్టణాభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలి

-పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి.



పరకాల జూన్ 26 (వుదయం ప్రతినిధి): పరకాల పట్టణంలో (టి యు ఎఫ్ ఐ డి సి) నిధులతో జరుగుతున్న పనులను అధికారులతో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పరిశీలించారు. అనంతరం సీఎంఎస్ గోదాం కాలనీ, యూనియన్ బ్యాంక్ ప్రాంతం, బస్టాండ్ పరిసర తదితర ప్రాంతాలను పరిశీలించారు. డిపిఆర్ కి అనుగుణంగా పనులను చేపట్టాలని అధికారులను ఆదేశించారు.పరకాల మున్సిపాలిటీని సుందరీకరణ చేసి అభివృద్ధిలో ముందు ఉంచాలని మున్సిపల్ పరిధిలో అభివృద్ధి పనులను సమన్వయం చేస్తూ ముందుకెళ్లాలన్నారు.మున్సిపాలిటీ పరిధిలో పెండింగ్‌లో ఉన్న పనులను వెంటనే పూర్తి చేయడంతో పాటు కొత్త అభివృద్ధి పనులను ప్రణాళికా బద్ధంగా చేపట్టాలని ఎంఎల్ఏ అధికారులను ఆదేశించారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం మున్సిపాలిటీల అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేస్తుందని తెలిపారు. ప్రజలకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా అధికారులు క్షేత్రస్థాయిలో పని చేయాలని సూచించారు.

# కాంగ్రెస్ నాయకుల తీరు హాస్యాస్పదం

-బి ఆర్ ఎస్ నాయకుడు రాజారమేష్



రామకృష్ణాపూర్/జూన్ 26 (వుదయం ప్రతినిధి): క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పార్టీ శ్రేణులు ప్రెస్ మీట్ ఏర్పాటు చేశారు. చెన్నూర్ నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ రాజా రమేష్ మాట్లాడారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో విడుదల చేసిన నిధులతో 14వ వార్డులో పనులు జరిగితే వాటిని కాంగ్రెస్ నాయకులు, రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి శంకుస్థాపన చేయడం విడ్డూరంగా ఉందని, నిధులు మేమే తీసుకొచ్చామని గొప్పలు చెప్పుకోవడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ నియోజకవర్గాన్ని అభివృద్ధిలో నడిపించారని, ప్రస్తుత ఎమ్మెల్యే నిధులు తీసుకురాకున్నా సరే నిధులు తీసుకొచ్చానని చెప్పడం సరైన పద్ధతి కాదని విమర్శించారు. మంత్రికి మునిసిపాలిటీపై అవగాహన లేదని, ఏ నిధులు ఎక్కడ వెచ్చించి అభివృద్ధి పనులు చేస్తున్నారో కూడా తెలియని పరిస్థితిలో ఉన్నారని ఇక మంత్రిగా రాష్ట్రాన్ని ఏ విధంగా పరిపాలిస్తారని ఎద్దేవా చేశారు. 14వ వార్డు సీనియర్ నాయకులు గడ్డం రాజు మాట్లాడారు. సిసి రోడ్డు, డ్రైనేజీ, చిల్డ్రన్ పార్క్, ఓపెన్ జిమ్ పనులు పూర్తయి రెండు నెలల క్రితమే ఓపెన్ చేశామని మళ్లీ శంకుస్థాపనల చేయడం చూస్తే నవ్వొస్తుంది అన్నారు. కాంగ్రెస్ నాయకుల తీరు, మంత్రి వివేక్ పద్ధతులు మార్చుకొని మున్సిపాలిటీని అభివృద్ధి పదంలో నడిపించేలా చొరవ తీసుకోవాలే తప్ప ఇలాంటి ప్రారంభించిన పనులను మళ్లీ ప్రారంభించడం విడ్డూరమని అన్నారు.బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కంబగోని సుదర్శన్ గౌడ్, సీనియర్ నాయకులు రామిడి కుమార్, బడికల సంపత్,గడ్డం రాజు,పోగుల మల్లయ్య,రేవెల్లి ఓదెలు,జిలకర మహేష్, అలుగుల సత్తయ్య, ఎల్లబెల్లి మూర్తి, కొండ కుమార్, యువ నాయకులు రామిడి లక్ష్మీకాంత్,గాజుల చంద్రకిరణ్,వేసంక శ్రీనివాస్,నందిపేట సదానందం, పైతారి ఓదెలు, కల్వల సతీష్,శివ,మణి తదితరులు పాల్గొన్నారు.

# రిజర్వేషన్ల పితామహుడు ఛత్రపతి సాహు మహారాజ్ 151 వ, జయంతి వేడుకలు,



పాలేరు. జూన్ 26 (వుదయం ప్రతినిధి): తిరుమలాయపాలెం మండలం.రిజర్వేషన్ పితామహుడు కొల్లాపూర్ మహారాజు చత్రపతి సాహు జి మహారాజ్ గారి జయంతి తిరుమలాయపాలెం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఖమ్మం జిల్లా బిఎస్పి కార్యదర్శి మట్టే నాగేశ్వరరావు గారు పాల్గొని మాట్లాడుతూ 1902లో కొల్లాపూర్ సామ్రాజ్యంలో చత్రపతి సాహు జీ మహారాజ్ గారు,బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య, కులాలు మనిషి,తెలివితేటల తో, సంబంధం లేకుండా, వారి వృత్తుల ఆధారంగా కులాలను, సృష్టించి, వారి శ్రమను దోచుకుంటుంటే,. మనుషులలో సమానత్వం కోసం, మనువాద వ్యవస్థ కు వ్యతిరేకంగా పోరాడిన. మహాత్మ పూలే గారి ఆశయలను ప్రేరణ గా, తీసుకోని,వివక్ష కు గురవుతున్న ప్రజలకు విద్య,ఉద్యోగ రంగాల లో 50 శాతం రిజర్వేషన్లను తన సంస్థానంలో కల్పించి వాటిని అమలుపరిచి, ప్రజల లో మనో ధైర్యం నింపిన,గొప్ప మహర్షి, సాహు మహారాజ్ గారు కాబట్టి ప్రస్తుత సమాజంలోని చదువుకున్న,యువతీ, యువకులు, ఉద్యోగులు, యువకులు,విద్యావంతు లు, సామజిక స్పృహ కలిగిన ప్రజాస్వామ్యవాదుల%శీ%దరు కూడ, ఈ భారతదేశం కు, ప్రస్తుతం,మహనీయులైన, గౌతమ బుద్ధుడు, సామ్రాట్ అశోక చక్రవర్తి,మహాత్మ పూలే, నారాయణ గురు, తన సంస్థానంలో రామస్వామి నాయకర్, బాబాసాహెబ్ అంబేద్కర్, సిద్ధాంతం అవసరం, వారి ఆశయాలను,ప్రేరణ గా, తీసుకొని, బెహెన్ కుమారి మాయావతి గారి నాయకత్వ %శీ% లో,మన్యవర్ కాన్సీరామ్ గారి పని విధానంతో ముందుకు వెళ్లినప్పుడు మాత్రమే, ఈ దేశంలో అట్టడుగు. వర్గాల ప్రజలకు ఎవరి జనాభా ఎంతో, వారికి అంత వాటాగా అన్ని రంగాలలో సమన్యాయం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో బహుజన సమాజ్ పార్టీ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి కొమ్ము పూలే, బి.ఎస్.పి మండల నాయకులు కొమ్ము వీరబాబు, నేలమరి సురేష్ మహారాజ్ (డి.ఎస్.పి) కొమ్ము వెంకటేష్, కొమ్ము వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# దేశవ్యాప్త జులై 9 సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయండి.

-సిఐటియు గ్రామపంచాయతీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ మండల అధ్యక్షులు నకరకంటి రామచందర్.



పర్వతగిరి జూన్ 25 ( వృదయం ప్రతినిధి ): వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం ఎంపీడీవో మాలోత్ శంకర్ నాయక్ కు గురువారం దేశవ్యాప్తంగా జులై 9 న సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని సిఐటియు గ్రామపంచాయతీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ మండల అధ్యక్షులు నకరకంటి రామచందర్,సమ్మె నోటీసు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి యూనియన్ నాయకులుసిఐటియు గ్రామపంచాయతీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ మండల అధ్యక్షులు నకరకంటి రామచందర్, మాట్లాడుతూ కార్మికుల న్యాయమైన డిమాండ్లసాధనకై జూలై 9వ తేదీన సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు. నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని కనీస వేతనం 26,000 రూపాయలు ఇవ్వాలని స్థానిక సంస్థలకు నిధులు కేటాయించాలని ఉద్యోగ భద్రత కల్పించి 8 గంటల పని దినాన్ని అమలు చేయాలని పి ఎఫ్ ఈఎస్ఐ కల్పించాలని కారోబార్ బిల్ కలెక్టర్లకు సహాయ కార్యదర్శులుగా నియమించాలని అర్హులైన సిబ్బందికి ప్రమోషన్లు ఇవ్వాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో సిఐటియు గ్రామపంచాయతీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ మండల అధ్యక్షులు నకరకంటి రామచందర్, ఉపాధ్యక్షులు వద్దే కుమారస్వామి, సిఐటియు గ్రామపంచాయతీ వర్కర్స్ ఎంప్లాయిస్ అండ్ యూనియన్ జిల్లా కార్యదర్శి గజ్జల మౌనిక, రాజు, తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్ ఫ్రీ తెలంగాణాను చేద్దాం!



కొత్తగూడ జూన్ 26(వుదయం ప్రతినిధి ):జూన్ 26 న మాదక ద్రవ్యాల నిర్మూలనా దినోత్సవాన్ని పురస్కరించుకొని యు పి యస్ కొత్తగూడ పాఠశాలలో డ్రగ్స్ అబ్యూస్ అనే అంశం పై కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గుమ్మడి లలిత ఆధ్వర్యం లో నిర్వహించనైనది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కొత్తగూడ మండల విద్యాశాఖధికారి గుమ్మడి లక్ష్మీనారాయణ, యాంటీ డ్రగ్ సోల్జర్ డాక్టర్ పులుసం సాంబయ్య పాల్గొని విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయ బృందం అందరు కలిసి యాంటీ డ్రగ్ ప్లేడ్జి నిర్వహించి డ్రగ్ ఫ్రీ పోస్టర్స్ చేతిలో పట్టుకొని ప్రదర్శిస్తూ డ్రగ్ ఫ్రీ స్లోగన్స్ ఇస్తూ వారు మాట్లాడుతూ దేశ భవిష్యత్తు యువత మీదనే ఆధారపడి ఉంటుంది కావున కావున యువత మహమ్మారి లాంటి డ్రగ్స్ గంజాయి, టొభాకో, పోపి, కొకైన్, గంజా చాకోలెట్స్ లాంటి మాదక ద్రవ్యలకు ఆకర్షితులు కావద్దని మంచి వ్యక్తిత్వాన్ని అలవర్చుకొని, ఉన్నత విద్యను అభ్యశించి దేశ సమగ్రాభివృద్ధిలో పాలుపంచుకోవాలని వారి బంగారం లాంటి భవిష్యత్ ను నాశనం చేసుకోవద్దని మనమందరం కూడా పోలీస్ మరియు యాంటీ నార్కోటిక్ బ్యూరో వారికి డ్రగ్స్ ను నిర్మూలించడం లో సహకారం అందిందించాలని అలాగే మీ మీ ఏరియా లల్లో ఎవరైనా డ్రగ్స్ సేవించే వారు, డ్రగ్స్ సరఫరా చేసే వారు తారస పడితే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1908 కి కాల్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయ బృందం మోహన్, తీగల రమేష్ కల్తీ రాధిక,ఆలూరి శంకర్, సరస్వతి, సి ఆర్ పి లూనవత్ వెంకన్న తదితరులు పాల్గోన్నారు.

# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి.

-వరంగల్ జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ సంధ్యారాణి.



పర్వతగిరి జూన్ 25 ( వృదయం ప్రతినిధి ): పర్వతగిరి మండలం రావూరు గ్రామంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాల ఇంకా ఎవరైనా లబ్ధిదారులు ఉంటే గుర్తింపు కొరకు దర్తి అబ-జన్ జాతీయ గ్రామ్ ఉతకర్శ అభియాన్ పై అవగాహన ప్రయోజన కార్యక్రమం రావూరు గ్రామంలో గ్రామసభ నిర్వహించారు ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ సంధ్యారాణి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ సంధ్యారాణి మాట్లాడుతూ.... ప్రజలందరూ ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశంను ప్రతియోగం చేసుకోవాలని మీకు ఉన్న సమస్యలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాల కొరకు అర్హత ఉంటే అతి పథకాల కొరకు ఈ గ్రామ సభలో సంబంధించిన అధికారులను సంప్రదించాలని తెలిపారు. తహసిల్దార్ టి వెంకటస్వామి మాట్లాడుతూ రెవెన్యూ శాఖ భూభారతి కులదవీకరణ పత్రాలు నివాస ధ్రువీకరణ పత్రాలు రేషన్ కార్డులకు సంబంధించిన దరఖాస్తులు ఏమైనా ఉంటే సంప్రదించాలని అట్టివారికి వెంటనే పర్వత ఉంటే అందజేయడం జరుగుతుందని తెలిపారు మిగిలిన అధికారులందరూ వారి యొక్క సాగ ద్వారా అమలు అవుతున్న పథకాలు మరియు దరఖాస్తు చేసుకునే విధానం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి కృష్ణయ్య, మండల తాసిల్దార్ టి వెంకటస్వామి ఎంపీడీవో మాలోత్ శంకర్ నాయక్ పి హెచ్ సి డాక్టర్ హృదయ రాజు, డిటిసిఎస్ మధుసూదన్ జి, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ పి.రమేష్, ఎంపీఓ శేషు, వివిధ బ్రాంచి మేనేజర్లు, ఏపీవో సుశీల్ కుమార్, ఏపీఎం తోట కృష్ణమూర్తి, ఆధార్ సెంటర్ ప్రతినిధి శ్రీనివాస్, ఏవో, మహిళా సంఘ లీడర్లు, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, ఎస్టి యువతి యువకులు మహిళలు రైతులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాల నిర్మూలాన పై కళాశాల విద్యార్థులకు అవగాహన ర్యాలీ

-ఎక్సైజ్ సిఐ ముత్యం



ధర్మపురి జూన్ 26(వుదయం విలేకరి): మాదక ద్రవ్యాల నిర్మూలాన దినోత్సవం పురస్కరించుకుని కళాశాల విద్యార్థులకు అప్కారి సిఐ ముత్యం ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల నిర్ములన పై అవగాహన నిర్వహించగా సిటీఐ మహేంద్ర సింగ్ పాల్గొన్నారు. గురువారం పట్టణం ప్రభుత్వ ఇంటర్ కళాశా లలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఎక్సైజ్ సిఐటీ మహేంద్ర సింగ్ డ్రగ్స్ గంజాయి వల్ల వచ్చే అనర్థాలను ఉద్దేశించి విద్యార్థుల కు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్, కళాశాల స్టాప్, ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

# కళాశాలలో ప్రవేశాలకు జూన్ 30 చివరి తేదీ...

కోరుట్ల జూన్ 26 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణంలో గల రశ్మిధర్ తేజ డిఈ ఐఈడి కళాశాలలో 2025 - 27 విద్యా సంవత్సరానికి డిఈ ఐఈడి ప్రథమ సంవత్సరంలో మేనేజ్మెంట్ కోటాలో ప్రవేశం కొరకు అభ్యర్థులు టీజీ డీఈఈ సెట్ 2025 పరీక్షలు ఉత్తీర్ణులై ర్యాంకు పొందినవారు జూన్ 30వ తేదీ లోపు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పిచర వేణుగోపాల్ రావుని ఒరిజినల్ సర్టిఫికెట్స్ తో అభ్యర్థులు కళాశాలలో సంప్రదించగలరని కోరారు

# ఇంధనపల్లి అటవీ రేంజ్ అధికారి బదిలీ...




జన్నారం, జూన్ 26(వుదయం విలేకరి) కవ్వాల్ టైగర్ జోన్ జన్నారం అటవీ డివిజన్ పరిధిలోని ఇందనపల్లి అటవీ రేంజ్ అధికారిగా పనిచేస్తున్న కారం శ్రీనివాస్ ను బదిలీ చేస్తూ తెలంగాణా చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ అధికారి సువర్ణ గురువారం రోజున ఉత్తర్వులు జారీ చేశారు.గత ఎనిమిది నెలలుగా ఇందనపల్లి రేంజ్ అధికారిగా విధులు నిర్వహిస్తున్న శ్రీనివాస్ అక్రమ కలప రవాణా, అక్రమ ఇసుక రవాణా,అటవీ సంరక్షణ పై ప్రత్యేక దృష్టి సారించారు.కాగా ఎఫ్ ఆర్ ఓ శ్రీనివాస్ మంచిర్యాల జిల్లా అటవీ టాస్క్ ఫోర్స్ అధికారిగా బదిలీపై వెళ్ళనున్నారు.

ంఅలాగే కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన మండలం మోతుగూడ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తున్న శ్రీధరాచారి ఇంధనపల్లి రేంజ్ అధికారిగా బాధ్యతలు స్వీకరించనున్నట్లు అటవీ అధికారులు తెలిపారు.

# పారిశుధ్య రహిత సమాజంగా తీర్చిదిద్దడమే లక్ష్యం

మున్సిపాలిటీ కమిషనర్ సిహెచ్ సైదులు



అలంపూర్ జూన్ 26 (వుదయం ప్రతినిధి) తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన వందరోజుల పారిశుధ్య కార్యక్రమం ఇందులో భాగంగా ఐజ మున్సిపాలిటీ కమిషనర్ సైదులు వివిధ వార్డులను పర్యటించడం జరిగింది. కమిషనర్ ఆదేశానుసారం మున్సిపాలిటీ వార్డు ఆఫీసర్లు,ఆర్పీ,మున్సిపాలిటీ సిబ్బంది వివిధ వార్డులలో ఉన్న డ్రైనేజీ కాలువలను తీయించడం, తడి చెత్త పొడి చెత్త అవగాహన కార్యక్రమాలు చేయడం వీధిలైట్ల సమస్యలను తీర్చడం, దోమ నివారణ చర్యలు చేపట్టడం కోసం ప్రత్యేక దృష్టి కొనసాగించడం జరిగింది.

# మాదక ద్రవ్యాలను తరిమేద్దాం

-జీవితాలను ఆనందంగా గడుపుదాం.

-ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ యం శంకర్



కోదాడ టౌన్ జూన్ 36(వుదయం) ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ నల్గొండ ఆదేశాల మేరకు సూర్యాపేట జిల్లా ప్రోహిబిషన్ ఎక్సైజ్ ఆఫీసర్ పర్యవేక్షణలో ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ కోదాడ కార్యాలయం ఆధ్వర్యంలో గురువారం అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం అక్రమ రవాణా పై పట్టణం లో బైక్ ర్యాలీ నిర్వహించి అవగాహన కల్పించారు.మాదక ద్రవ్యాల భారిన పడి జీవితాలను ఆగం చేసుకోవద్దని ఈ సందర్భంగా వారు తెలిపారు.ఈ అవగాహన ర్యాలీలో ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ యం శంకర్, ఎస్సై లు గోవర్ధన్, రామకృష్ణ ,యాదయ్య, సిబ్బంది శ్రీనివాస్, అస్గర్ అలీ ,లక్ష్మీనరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# చదువు మంచి భవిష్యత్తుకు పునాది

-ఏసీపీ రవి కుమార్




బెల్లంపల్లి, జూన్26 (వుదయం ప్రతినిధి) చదువు మంచి భవిష్యత్తుకు పునాది లాంటిదని బెల్లంపల్లి ఏసీపీ రవి కుమార్ అన్నారు. గురువారం తాండూరు మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై స్థానిక ప్రభుత్వ పాఠశాల విద్యార్థులతో కలిసి యాంటీ డ్రగ్స్ కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహించి డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు, యువకులు మత్తు పదార్థాలకు అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని కోరారు. కార్యక్రమంలో సిఐ కుమారస్వామి, ఎస్ఐ లు సౌజన్య, కిరణ్ కుమార్, ఎం ఈ ఓ మల్లేశం, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు సూరం రవీందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ సిరంగి శంకర్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ భవిష్యత్ ప్రశ్నార్థకం



బెల్లంపల్లి, జూన్26 (వుదయం ప్రతినిధి) డ్రగ్స్ జీవితం ప్రశ్నార్థకమవుతుందని, వాటికి దూరంగా ఉండాలని నెన్నెల్ మండల ఎస్సై ప్రసాద్ సూచించారు. యాంటీ డ్రగ్ డేను పురస్కరించుకొని పలు పాఠశాలల విద్యార్థులతో గురువారం నెన్నెల ప్రధాన రహదారిపై భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత్తు పదార్థాలను సేవిస్తే భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతుందని తెలిపారు. బాగా చదువుకొని తల్లిదండ్రులకు మంచిపేరు తీసుకురావాలని అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత నియమాలు పాటించాలి.



జన్నారం, జూన్ 26(వుదయం విలేకరి) రోడ్డు భద్రతా నియమాలను వాహనదారులందరూ పాటించాలని జన్నారం ఎస్సై గొల్లపల్లి అనూష,ఆర్ అండ్ బి డిఈ జగదీశ్వర్ అన్నారు.రోడ్డు భద్రత వారోత్సవాలలో భాగంగా గురువారం సాయంత్రం వారు జన్నారం బస్టాండ్ ను సందర్శించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాహనాలను అత్యంత ప్రమాదంగా నడపకూడదని,వాహనాలలో పరిమితికి మించి ప్రయాణికులను తరలించరాదని,అలాగే వాహనాన్ని తనిఖీ చేసే సమయంలో అన్ని ధ్రువీకరణ పత్రాలు ఉంచుకోవాలని సూచించారు.వారి వెంట ఏఈ దేవి సునీల్,వర్క్ ఇన్స్పెక్టర్ కృష్ణ ఉన్నారు.

# శ్రీ మహాలక్ష్మి జ్యూయలర్స్ లో బ్రైడల్ జ్యూయలరీ ఎగ్జిబిషన్


- ఇది ఈనెల 30వ తేదీ వరకు




హైదరాబాద్, జూన్ 26, 2025: వివాహం జీవితంలో ఒక మరపురాని ఘట్టం. ఈ శుభ ఘడియలను ఒక అపురూప జ్ఞాపకంగా మలుచుకునేందుకు ప్రయత్నం చేస్తూ ఉంటారు వధూవరులు. వధువు ధరించే ప్రతీ ఆభరణం ఆమె వ్యక్తిత్వానికి ప్రతిరూపం. ఈ ప్రత్యేకతను ప్రతిబింబించేందుకు 'శ్రీ మహాలక్ష్మి జ్యూయలర్స్ %ఆ% డైమండ్స్'లో బ్రైడల్ జ్యూయలరీ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. ఈ ఎగ్జిబిషన్ ఈనెల 30వ తేదీ వరకు ఉంటుంది. ఈమధ్యనే శ్రీ మహాలక్ష్మి జ్యూయలర్స్ అతిపెద్ద షోరూంను జూబ్లీహిల్స్‌లోని రోడ్ నెంబర్ 45లో ప్రారంభించారు. ఈ షోరూంలోనే ఈ ఎగ్జిబిషన్ ఉంది. వధువు అయినా, సంప్రదాయ నగలపై ప్రేమ కలిగిన వారు అయినా 'శ్రీ మహాలక్ష్మి జ్యూయలర్స్ %ఆ% డైమండ్స్' పేరు వినే ఉంటారు. ఇప్పుడు ఈ ప్రఖ్యాత బ్రాండ్ ప్రత్యేక ఎగ్జిబిషన్ తో మీ ముందుకు వచ్చింది. ఈ షోరూం అద్భుతమైన అనుభూతిని ఇస్తుంది. ప్రతి మూలా సృజనాత్మకత, సంప్రదాయం కలగలిసినది ఈ ప్రాంగణం. కొత్త దంపతులతో పాటు నగలను ప్రేమించే ప్రతి ఒక్కరికి సరికొత్త అనుభూతిని ఇస్తుంది. ఈ ఎగ్జిబిషన్లో వధువు నగల ప్రదర్శన వేదకాల సంప్రదాయంతో పాటు ఆధునిక శైలిలో రూపుదిద్దుకుంది. కుందన్, జడావు, మినాకారి నగలు వధువుల అందాన్ని రెట్టింపు చేసేలా రూపొందాయి. ఈ ప్రదర్శనను ఎవరూ మిస్ చేసుకోవద్దు. ఇది నగల ప్రేమికులకు నిజంగా ఒక అద్భుతమైన అనుభూతిని కలిగించేది. నగలు కొనాలని అనుకుంటున్నా, మచ్చుకి చూడాలనుకున్నా, ఈ షోరూంకు తప్పక విచ్చేయండి. అంతఃపురం లాంటి ఇంటీరియర్లు, గోల్డ్ నక్షి హారాలు, టెంపుల్ వడ్డానాలు, డైమండ్ చోకర్లు, విక్టోరియన్, కుందన్ వధూబృందాల నగల సెట్‌ల వరకు ఈ కొత్త షోరూంలో కలవు. శ్రీ మహాలక్ష్మి జ్యూయలర్స్ కలెక్షన్లు అన్నీ బీఐఎస్ హాల్‌మార్క్ బంగారం, డబుల్ సర్టిఫైడ్ నేచురల్ డైమండ్స్‌తో అందుబాటులో ఉంటాయి. అందువల్ల ప్రతి నగ కూడా ఒక కళతో పాటు ఒక దీర్ఘకాలిక పెట్టుబడి అవుతుంది. జ్యూయలర్స్ స్టైలిస్టు బృందం మీకు నచ్చే నగలను మాత్రమే కాదు, మీ భవిష్యత్తులో విలువ పెరిగే నగల ఎంపికలోనూ సహాయం చేస్తుంది. అయితే, అందరి దృష్టి జూన్ 26 నుంచి 30వ తేదీ వరకు జరుగనున్న ఈ ప్రత్యేక ప్రదర్శన పైనే. ఈ వేడుకను ఎవరూ మిస్ కావద్దు. మీ కలల నగలకు ఇది ప్రారంభ అడుగు కావాలి. ఇది కేవలం వధువుల కోసమే కాదని ఒక జ్యూయలరీ స్టైలిస్ట్ చెప్తున్నారు. ఏ సందర్భానికి అయినా తమకు నచ్చిన నగలను ఎంపిక చేసుకోవచ్చన్నారు. టెంపుల్ జ్యూయలరీలో ఓ గాఢమైన అనుభూతి ఉంటుంది. అది మనస్సును, మన అసలైన రూపాన్ని మళ్లీ గుర్తుకు తెస్తుంది.

# వెలగని వీధి లైట్లు”

పట్టించుకోని కార్యదర్శి



శాలిగౌరారం, జూన్ 26, (వుదయం ప్రతినిధి): నల్లగొండ జిల్లా, శాలిగౌరారం మండల పరిధిలోని అడ్లూరు గ్రామంలో గత నెల రోజుల నుండి వీధి లైట్లు వెలగడం లేదని పంచాయతీ కార్యదర్శికి ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడం లేదని గ్రామస్తుల ఆరోపణ.ఈ విషయంపై ఉన్నతాధికారులు స్పందించి గ్రామంలో వీధిలైట్లను వేయించాలని, ఎన్నిసార్లు చెప్పిన పట్టించుకోని కార్యదర్శి పైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



హైదరాబాద్,జూన్ 27(వుదయం పతినిధి): ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని లక్షెట్టిపేట మండల కేంద్రంలో నిర్మితమవుతున్న 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం వైద్యరంగ అభివృద్ధి దిశగా చర్యలు చేపడుతుందని తెలిపారు. ఈ క్రమంలో లక్షెట్టిపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేస్తున్న ప్రభుత్వ ఆసుపత్రి ద్వారా స్థానిక ప్రజలకు మరింత మెరుగైన, వేగవంతమైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. ఆసుపత్రి నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పలు ప్రత్యేకతల సమాహారం జగన్నాథ రథోత్సవం

ఏ హిందూ ఆలయంలోనైనా ఊరేగింపు కోసం మూల విరాట్టును కదిలించే కార్యక్రమం దాదాపు ఉండదు. ఊరేగింపు సేవల కోసం ప్రత్యేకించి ఉత్సవ విగ్రహాలుంటాయి. అలాగే ఊరేగింపు కోసం ప్రత్యేకించి ఏటా ఒకే రథాన్ని వినియోగించడం అన్ని చోట్లా జరిగేదే. అయితే ఈ రెంటికీ భిన్నమైన పరిస్థితి భారత దేశంలో ఒక సమయంలో ఉంది. అది మామూలు ఆలయం కాదు. పలు ప్రత్యేకతలు కలిగిన ప్రఖ్యాత ఆలయం. అదే ఒడిశాలోని పూరీ జగన్నాథాలయం. బలభద్ర, సుభద్రలతో సహా ఈ ఆలయంలో కొలువైన జగన్నాథ మూల విరాట్ మూర్తులను ఏడాదికొకసారి గుడి లోంచి బయటికి తీసుకువచ్చి భక్తులకు దర్శన భాగ్యం కల్పించి, కనువిందు చేసే ప్రత్యేక సన్నివేశం పూరీకే అపురూపం. అంతేకాదు. జగన్నాథ రథయాత్ర పేరుతో నిర్వహించే కార్యక్రమాలకు ఏటా కొత్త రథాలను తయారు చేసి వినియోగిస్తుండడం పూరీ జగన్నాథుడికే ప్రత్యేకం. అందుకే... జగన్నాథుడి రథ యాత్రను అత్యంత అపురూపంగా భావిస్తారు భక్తులు. పూరీ జగన్నాథ దేవాలయం భారతదేశం లోని ఒడిషా రాష్ట్రంలో బంగాళాఖాతం తీరాన ఉన్న పూరీ పట్టణంలో గల ఒక ప్రాచీన, ప్రముఖమైన హిందూ దేవాలయము. విగ్రహాలు చెక్కతో తయారు చేసి ఉండటం ఇక్కడి ప్రత్యేకత. ఆలయంలో శ్రీకృష్ణుడు, సుభద్ర, బలరామ సమేతంగా దర్శన మిస్తాడు. ఛార్ థాం” పుణ్యక్షేత్రాలలో ఈ దేవాలయం కూడా ఉంది. ఆషాఢ శుద్ధవిదియ... పూరీ క్షేత్రంలో రథోత్సవ పండుగ రోజు. జగన్నాథ జయజయ ధ్వనాలతో పూరీ నగర వీధులన్నీ మారుమోగు తుంటాయి. అంతరాలయంలో రత్న పీఠికపై ఏడాదిగా కొలువున్న జగన్నాథుడు బయటికి వచ్చే సమయం కోసం వేచి చూస్తుంటారు భక్తులు. ఆ క్షణం అపురూపం, అనిర్వచనీయం. రథయాత్ర నేపథ్యం గురించి రకరకాల కథనాలు ప్రచారంలో ఉన్నాయి. ద్వాపర యుగంలో కంసుడిని వధించడానికి బలరామ కృష్ణులు బయలుదేరిన ఘట్టాన్ని పురస్కరించుకుని ఈ యాత్ర జరుపుతారని ఒక కథనం. ద్వారకకు వెళ్లాలన్న సుభద్రా దేవి కోరిక తీర్చే ముచ్చటే ఈ రథయాత్ర అని మరి కొందరు చెబుతారు. ఇక గుండీచా దేవి మందిరం విషయానికొస్తే... పూరీ జగన్నాథ ఆలయాన్ని నిర్మించిన ఇంద్రద్యుమ్న మహారాజు భార్య గుండీచా. ఆమె కూడా జగన్నాథ బలభద్రుల కోసం ప్రధానాలయానికి మూడు కి.మీ. దూరంలో ఒక మందిరం నిర్మించింది. అదే గుండీచా ఆలయం. రథయాత్రలో భాగంగా అక్కడికి తీసుకువెళ్లిన మూడు విగ్రహాలనూ ఆ గుడిలోని రత్న సింహాసనంపై కూర్చుండ. బెట్టి గుండీచాదేవి పేరిట ఆతిథ్యం ఇస్తారు. గుండీచా మందిరం జగన్నాథుడి అతిథి గృహంగా భావిస్తారు. జగన్నాథ రథయాత్ర జరిగేది ఆషాఢ శుద్ధ విదియ నాడే అయినా అందుకు రెండు నెలల ముందు నుంచే ఏర్పాట్లు మొదలవుతాయి. వైశాఖ బహుళ విదియ నాడు రథ నిర్మాణానికి కావలసిన ఏర్పాట్లు ప్రారంభిస్తారు. అందుకు అవసరమైన వృక్షాలను 1072 ముక్కలుగా ఖండించి పూరీకి తరలిస్తారు. ప్రధాన పూజారి, తొమ్మిది మంది ముఖ్య శిల్పులు, వారి సహాయకులు మరో 125 మంది కలిసి అక్షయ తృతీయ నాడు రథ నిర్మాణం మొదలు పెడతారు. వృక్ష భాగాలనూ నిర్మాణానికి అనువుగా ముక్కలుగా ఖండిస్తారు. వాటిలో 832 ముక్కల్ని జగన్నాథుడి రథం తయారీకీ, 763 కాండాలను బలరాముడి రథ నిర్మాణానికీ, 593 భాగాలను సుభద్రా దేవి రథానికీ వినియోగిస్తారు. 45 అడుగుల ఎత్తున జగన్నాథుడి రథం పదహారు చక్రాలతో మిగతా రెండిటి కన్నా పెద్దదిగా ఉంటుంది.